

రాత్రి అందరం భోజనాలు చేస్తున్నాం.

గురివిందగింజ తానంతా ఎర్రగానే వున్నాననుకుంటూ తన క్రిందనున్న నలుపు గురించి ఆలోచించదు.

మన గురించి మనం చెప్పుకునేందుకు, మనలోని తప్పులు తెలుసుకొని సరిదిద్దుకునేందుకు, సాధారణంగా మనకిష్టం వుండదు. అందుకే మనకు తెలిసినవాళ్ళలోని తప్పులనెన్నుతూ వుంటాము.

అదే జరుగుతున్నదిప్పుడు మా ఇంట్లో. ఇప్పుడుగాదు, అందరం కలిసి మాట్లాడుకునేప్పుడు మామూలుగా జరిగేదదే.

ఓ పది రోజులకు ముందు మా బంధువర్గంలో వివాహ కార్యక్రమం జరిగింది.


“వచ్చిన జనం అందరికీ ఊరి చెరువునీళ్లిచ్చి, హోదాలవారికి మాత్రం ప్రత్యేకంగా మినరల్ వాటర్ బాటిళ్లిచ్చారు ” అన్నారొకరు.

“అబ్బో! ఎన్ని సీసాలో! కనీసం రెండొందల దాకా వుంటాయ్!” మరొకరు.

“నీళ్ళను గూడా అమ్ముతున్నారు దేశంలో. రెండు చేతులా డబ్బులు కష్టపడకుండానే

## ఈ తిప్పలెందుకు కరుణించవమ్మా!

మాంచి ఊపుమీదుందికదా! ఓ సినిమా తీసి తరిద్దామని సోనాలీబెంద్రేని బుక్ చేసుకుంటే ఆవిడగారు పెళ్ళి చేసుకుని పతి అడుగుజాడల్లో నడుస్తూ తమకు 'హ్యాండ్' ఇస్తుందని లబోదిబో మంటున్నారట టిప్స్ సంస్థవాళ్ళు. విషయమేంటా అని ఆరా తీస్తే ఆవిడగారితో సినిమా తీయాలని ఎప్పుడో ఒకానొకప్పుడు ఒప్పందం కుదుర్చుకున్నారు టిప్స్ అధిపతులు. అయితే బెంద్రే మాత్రం పెళ్ళి చేసుకుని ఇచ్చిన డేట్స్ ప్రకారం షూటింగ్‌కి రాకుండా భర్త నిర్మిస్తున్న సీరియల్‌తోనే సతమత మైపోతోందట. తాము ఎప్పుడు అడిగినా "త్వరలోనే డేట్సిస్తా... త్వరలోనే..." అంటూ మాటలు చెబుతుందట కానీ, షూటింగ్‌కి మాత్రం రావడం లేదట. డబ్బు కూడా ముందే ఇవ్వడంతో కక్కాలేక మింగాలేక అన్నట్లుగా తయారైందట నిర్మాతల పరిస్థితి. ముసలిదైపోయింతర్వాత షూటింగ్‌కి వస్తే చూసే జనాలెవరుంటారు చెప్పండి అంటూ వాపోతున్నారు ఆ నిర్మాతలు పాపం!



సంపాదించే పుణ్యాత్ములు కొంటున్నారు," అన్నది మా పెద్ద వదిన.

"పుణ్యాత్ములంటావేంది వదినా? పాపాత్ములను" అన్నాడు డిగ్రీ చదువుతున్న తమ్ముడు.

"రైలు, బస్సు ప్రయాణాల్లో నీళ్ళ సీసాలు స్టేటస్ సింబల్స్‌గా మారాయి.. సీసా నీళ్ళు పది నుంచి పన్నెండు రూపాయలకు అమ్ముతున్నారట".

"పది, పన్నెండు మనబోటిగాళ్ళకు ఎక్కువ డబ్బుకింద లెక్క! ఉన్నవాళ్ళు వంద కాయితాల్ని రూపాయి కాయి తంలా విసిరి పారే స్తున్నారు," చిరు ద్యోగి అన్నయ్య అన్నాడు.

"కష్టాలన్నీ లేనివాళ్ళకే... ఈ నీళ్ళమ్ముకునే వాళ్ళు, స్టేషన్లలో నీళ్ళ కుళాయిల్లో మంచినీళ్ళు రాకుండా చేస్తున్నారట."

"ఏం చేస్తాం! లోకం అట్లా తయారవుతున్నది. అదేదో చైతన్య సంఘమట. ఆయన బ్లూ లేబులు సీసాలోని నీళ్ళు గట గట తాగి, ఇలాంటి సీసాల నీళ్ళు కొన వద్దని, తాగవద్దని పెద్ద ఉపన్యాసమే ఇచ్చాడు."

"శాస్త్రీయం దృక్పథం అలవాటు చేసుకోవాలంటాడు మహానుభావుడు. ఆ మీటింగులో నేనూ ఉన్నాను" డిగ్రీ హోల్డరు.

"నీతులు చెప్పేటందుకే గానీ, చేసేటందుకు గావుట! మూడో ఇంట్లో శ్యామసుందర్ గారు స్త్రీలసమస్యల గురించి, హక్కుల గురించి కథలు, నవలలు పుంఖాను పుంఖాలుగా రాస్తుంటారు. పాపం ఆ ఇల్లాలు పనిమనిషి కన్నా కనాకష్టంగా వుంటుంది." అన్నది వదిన.

"అయినా, పెళ్ళికొచ్చినవాళ్ళందర్నీ సమానంగా గౌరవించాలిగానీ, అయినవాళ్ళకు ఆకుల్లో, కానివాళ్ళకు కంచాల్లో పెట్టడం ఏం మర్యాద?" అన్నది అమ్మ.

"అది వాళ్ళ ఆనవాయితీ అయివుంటుంది. పెళ్ళిమాత్రం చాలా ఘనంగా చేశారు," వదిన.

"ఎందుకు చెయ్యరు? అన్నదమ్ములిద్దరూ మంచి ఉద్యోగాల్లో ఉన్నారు" అమ్మ.

"మంచి ఉద్యోగమంటే ఏమిటమ్మా?" అడిగాడు డిగ్రీ హోల్డరు.

"జీతంకంటే గీతం ఎక్కువగా వచ్చే ఉద్యోగంరా! జి.కె.లో ఇంత పూర్‌వి. రేపు ఇంటర్‌వ్యూలో ఎట్టా పాసవుతావురా?" నవ్వుతూ అన్న.

"ఇది జి.కె. ఎందుకవుతుంది? అమెరికాలో ఇంగ్లాండు రాయబారెవరు? సింగపూరుకు రాజధాని యేది? లాంటివే జి.కె. కిందికొస్తాయి" రుసరుసలాడాడు డిగ్రీ హోల్డరు.

"ఉద్యోగాలే కాదురా, వాళ్ళకు బంగారం పండే పొలాలున్నాయి" అన్నాడు తాతయ్య.

## వి'చిత్ర' వ్యాఖ్య పోటీ ఫలితం -1

మేము ప్రారంభించిన వి'చిత్ర' వ్యాఖ్య పోటీలో మా ఊహకు మించి పాఠకులు పాల్గొని వ్యాఖ్యలు పంపారు. అందరికీ మా అభినందనలు. మాకు వచ్చిన వ్యాఖ్యలలో ఈ క్రింది వ్యాఖ్యను ఉత్తమంగా ఎన్నిక చేయడమైనది



"అనుక్షణం నీ అందాల వీక్షణం
క్షణం క్షణం పెంచుతోంది వీడలేని బంధాన్ని"

**పంపినవారు**

జి. పద్మజ, హైద్రాబాద్

వీరికి ప్రియదత్త వారపత్రిక మూడు మాసాల పాటు అందజేస్తాము.

– ఎడిటర్

## నమ్మలేని నిజాలు

* అంటార్కిటికాలోని 'మెక్ మర్డో' డ్రై వాలీ ప్రాంతం (3 వేల చ॥ కి.మీ. వైశాల్యం)లో రెండు మిలియన్ల సంవత్సరాలుగా అసలు వర్షం పడలేదు.
* ఇప్పుడు ప్రపంచమంతటా వేలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న దుబాయ్ (అరబ్ ఎమిరేట్స్) కి **1961** వరకు కరెంట్ అన్నది లేదు.
* భూమిలో మూడువంతులు నీరు ఒక వంతు నేలగా తెలుసు. అయితే ఈ నేలలో మరలా మూడవ వంతు హాట్ అండ్ కోల్డ్ ఎడారులే. షుమారుగా ఒక కోటి అరవై లక్షల అరవై అయిదువేల చ॥కి.మీ. విస్తీర్ణం ఆక్రమించాయి.
* భారతదేశానికి ముఖ్యంగా హిందువులకు పవిత్రమైనదిగా, అతిపెద్ద నదిగా పేరొందిన గంగానది ప్రపంచంలోని పెద్ద నదుల జాబితాలోకి చేరదు. ప్రపంచ నదుల్లో మొదటి (పొడవైన)ది, ఈజిప్టులోని నైలు నది. దీని పొడవు **6695** కి.మీ., చివరిది రష్యాలోని ఓల్గా నది. దీని పొడవు **3688** కి.మీ. గంగా నది పొడవు **2525** కి.మీ. మాత్రమే!
* మక్కాలోని మసీదులో ముస్లిమ్‌లు పవిత్రంగా భావించి పూజించే నల్లని రాతిని 'కాబా' అంటారు.

"భూములూ వాళ్ళకే, మంచి ఉద్యోగాలు వాళ్ళకే. ఛ ఛ!" డిగ్రీ హోల్డరు.

"ఊరంతకూ ధనవంతులు వాళ్ళు. మొన్న పెద్దాయన కొడుకు అమెరికా వెళ్ళాడట" వదిన.

"అక్కడ ఉద్యోగమా?" తాతయ్య.

"ఆ పెద్ద జీతం అట" అమ్మ.

"ఇండియాలో తండ్రి తెలివి పనిచేస్తున్నది. అమెరికాలో కొడుకు తెలివితేటలు పనిచేస్తాయి" డిగ్రీ హోల్డరు.

"అంతా డబ్బు మహిమ. 'ధనమేరా అన్నిటికీ మూలం' అంటూ ఘంటసాల పాట కూడా పాడాడు" చెల్లి వసంత కల్పించుకుంది.

"సినిమా స్కాలరు రంగప్రవేశం చేసింది" డిగ్రీ హోల్డరు.

"ధన దాహం పట్టుకున్నదందరికీ! ఇదో పెద్ద వ్యసనంగా మారింది" తాతయ్య.

"కష్టానికి తగ్గ ఫలితంగాదు కావాల్సింది. తేలిగ్గా ధనరాశులు వచ్చి పడాలి. త్రోవ ఎంత తప్పుడుదయినా సరే" చిరుద్యోగి.

"ఇండియాలో వాడికి ఉద్యోగం దొరకలేదా? ఇంత పెద్ద దేశాన్ని వదిలి వాడు అమెరికాకెందుకు వెళ్ళినట్టు?" అమ్మ.

"వాడి అత్యాశలు తీర్చలేదట ఇండియా! పేద దేశం కదా! అమెరికా సంపన్నదేశం. అక్కడ వీడి తెలివితేటలన్నీ ఉపయోగించి మరింత బాగా దోచుకోవచ్చునని వాడి ఆశ," తాతయ్య.

"వాళ్ళకు డబ్బుందిగాబట్టి వీళ్ళకు అంతా ఊడ్చిపెడతారట్రా?" నవ్వుతూ అమ్మ.

"గాడిదచాకిరీ చేయించుకొనిగాని జీతాలివ్వ రక్కడ. ఇక్కడిలా ఇస్త్రీ మడతలు నలక్కుండా, సంతకాలు పెట్టేందుకు, మనుషుల్ని వేధిస్తూ, పెత్తందారీ చలాయించేందుకక్కడ ఒప్పుకోరు. చచ్చినట్లు రోజూ ఎనిమిది గంటలు గడియారంతో పాటు పనిచెయ్యాల్సిందే" తాతయ్య.

"అక్కడ అంత ఎక్కువ కష్టపడేందుకు సిద్ధపడేవాళ్ళు మనదేశంలో ఎందుకు కష్టపడాలనుకోరు?" అమ్మ.

"ఇక్కడ వాళ్ళ తెలివితేటలు పూర్తిగా ఉపయోగంలోకి తెచ్చే అవకాశాల్లేవుట" చిరుద్యోగి.

"తమ తెలివితేటలు ఉపయోగించి అవకాశాలు కల్పించుకోవచ్చును గదా!" వదిన.

"మనది పేదదేశం కదా. కాబట్టి వీలుగాదంటున్నారు" చిరుద్యోగి.

"అక్కడ ఆర్థిక వ్యవస్థ అంతా ప్రైవేటు సంస్థల అధీనంలో ఉంటుంది. వాళ్ళకు లాభాలు కావాలి. అందుకు వీళ్ళు పనిచెయ్యాలి.. ప్రభుత్వరంగంలో మనవాళ్ళు వేల కోట్ల పెట్టుబడి పెట్టి పరిశ్రమలు స్థాపించారు. చాలామంది మేధావుల్ని వాటి నిర్వహణకు నియమించారు. వాళ్ళ మేధావితనమంతా పరిశ్రమలను తినేసేందుకు ఉపయోగించారు. ప్రతి పరిశ్రమా నష్టాల ఊబిలో కూరుకు పోయింది. తప్పు తెలుసుకున్న ప్రభుత్వం కళ్ళు తెరిచింది. ప్రభుత్వరంగ పరిశ్రమలన్నీ ప్రైవేటుపరం చేస్తున్నది" తాతయ్య.

"ప్రభుత్వానికి డబ్బెక్కణ్ణించి వస్తుందిరా?" అమ్మ.

"ప్రజలు తినీ తినకా కట్టే పన్నులు" డిగ్రీ హోల్డరు.


"అది ప్రజల ధనమవుతుందిగానీ ప్రభుత్వ ధనమెట్లాగవుతుంది?" వదిన.

"వందల సంవత్సరాలపాటు బానిసత్వంలో మగ్గిపోయిన మనకు ప్రభుత్వమంటే తెలుసునుగానీ, ప్రజలంటే తెలీదు" తాతయ్య.

"స్వతంత్రం వచ్చి తరాలు మారుతున్నా జనానికి తమ అధికారాలేమిటోతెలీదు. నల్లదొరలు బానిసల్ని బానిసలుగానే ఉంచేశారు. ఇదే స్వతంత్రమని నమ్మమంటున్నారు. ఇది పాలకుల తెలివి" చిరుద్యోగి.

"ఉద్యోగం చేసేవాడు తన గురించే ఆలోచించుకుంటున్నాడు. కొత్తవాడు కోటలోకి ప్రవేశించకుండా చూసుకుంటున్నారు" తాతయ్య.

"ఇటు తండ్రి నుండి సంక్రమించిన ఆస్తులు, అటు ప్రభుత్వోద్యోగాల ద్వారా ఆదాయం. ఇదంతా చాలదన్నట్లు అమెరికా మీదికి దండయాత్ర!" డిగ్రీహోల్డరు.



"పెళ్ళి ఎంత ఘనంగా చేసినా మంచినీళ్ళ దగ్గర పక్షపాతం చూపడం బాగా లేదు" వదిన.

"ఎవరికి తగిన సత్కారం వాళ్ళకు చేశారు. లేకపోతే వాళ్ళు మనకంటె గొప్పవాళ్ళమని మనం అనుకునేదెట్లా?" అమ్మ.

"అందరికీ పంపింది ఒకే ఆహ్వానం గదూ?" వదిన.

"అదంతా పాతకాలంలో. ఇప్పుడు ఎవరి స్థాయికి తగినట్లు వారికి ప్రత్యేక ఆహ్వానాలు అచ్చేయించి పంపుతున్నారు" తాతయ్య.

"ఇందులో ఇంత తిరకాసుందని తెలిస్తే మనం పెళ్ళికి వెళ్ళేవాళ్ళమే కాదు" డిగ్రీహోల్డరు.

"మనం పోకపోతేవాళ్ళకు తరిగిపోయేదేముందిట?" వసంత.

"ఆ చెరువు నీళ్ళన్నీ నాచు కంపు" వదిన.

"తాగారుగదా ఏ కంపయినా! సీసాల వాళ్ళకు చెరువునీళ్ళిచ్చి వుంటే వాళ్ళ ముఖానే పోసి పోయేవాళ్ళు" చిరుద్యోగి.

"మనకాధైర్యం లేదుగాబట్టే ఆ నీళ్ళు" డిగ్రీ హోల్డరు.

"అయిపోయిన పెళ్ళికి ఇప్పుడు మేళాలెందుకు?" వసంత.

"అంత మంచినీళ్ళు తాగినా అన్ని రోగాలు వాళ్ళకెందుకొచ్చాయో!" వదిన.

"బాగా అన్నావు వదినా. డబ్బున్నవాళ్ళ కోసం కాదా యేంటి పెద్దపెద్ద ఆస్పత్రులు, ఖరీదైన యంత్రాలు, మందులు. వాళ్ళకు రోగాలొస్తేనే డాక్టర్లకు లాభం. మనలాంటి నిత్యదరిద్రులకు రోగాలొస్తే వాళ్ళకేం ప్రయోజనం?" నవ్వాడు డిగ్రీ హోల్డరు. అందరూ నవ్వారు.

"డబ్బున్నవాళ్ళకు హాస్పిటళ్ళున్నాయి, మందులున్నాయి, పరిచారకులున్నారు, ఎ.సి. రూములున్నాయి. బంధువులున్నారు, స్నేహితులున్నారు.. మనకేం వుంది? ఎవరున్నారు?" నిట్టూర్చింది వదిన.

"దిగులుపడొద్దు. పోయేటప్పుడు ఎవరూ ఎవరితోనూ పోరు. అంబానీతోబాటు ఎందరు వెళ్ళారు? మనకు మనమే ఉన్నాం. దేవుడేం గుడ్డివాడు కాదు.. ఆయన అందర్నీ సమానంగానే చూస్తాడు" తాతయ్య.

"ఏం దేవుడో ఏం సమానంగా చూడ్డమో!" వసంత.

"మనం దేవుణ్ణి కూడా తప్పు పడితే ఎట్లా?" అమ్మ.

"మనలాంటివాడే ఆయన కూడా. నోరూ, వాయి లేదు. అన్నీ చూస్తూ వుంటాడు మౌనంగా" వదిన.

"నోరు లేకపోయినా కళ్ళున్నాయాయనకు" అమ్మ.

"న్యాయదేవత విన్నదాన్ని నమ్ముతుందిగానీ చూచిందాన్ని నమ్మదు. అందుకే దాని కళ్ళకు గంతలు" చిరుద్యోగి.

"అందుకే దేవుడు అన్నీ చూస్తూనే వుంటాడు" అమ్మ.

"మనం అన్ని నీళ్ళూ తాగి హరాయించుకుంటున్నాము. వాళ్ళు సీసాల నీళ్ళు తాక్కపోతే బతకలేరు. అది వాళ్ళ కర్మ" డిగ్రీ హోల్డరు.

"మరిది చెప్పింది నిజమే. మనం నిర్భయంగా పాయసం తాగాము. లడ్లు, జాంగ్రి, అదేదో పేరు చెప్పారు – పూరీల్లాంటి వాటిలో బాదంపాలు పోసి, పంచదార వేశారు. అన్నీ ఆవురావురంటూ లక్షణంగా తిన్నాము" లొట్టలేసింది అమ్మ.

"వాళ్ళిద్దరూ అన్నదమ్ములు. వాళ్ళ పెళ్ళాలు వాటిని ముట్టుకోనైనా ముట్టుకోలేదు పాపం.. పెద్దాయనకు షుగరు జబ్బట. అందువల్ల తినలేదన్నారు. తమ్ముడికి తింటే అదొస్తుందేమోనని భయం. భర్తల అడుగు జాడల్లో భార్యలు" వసంత.

"అయినా వాళ్ళకదేందిరా అప్పుడే పళ్ళూడిపోయాయి!" అమ్మ.

"అవును పాపం. ఎందుకోమరి!" వదిన.

"వంశపారంపర్యమేమో!" డిగ్రీహోల్డరు.

## మీ సమస్యలకు పరిష్కారాలు

### ప్రియదత్త పాఠకులకు ప్రత్యేకం

**మనలో చాలామంది వివిధరకాల సమస్యలతో సతమతమవుతూ ఉంటారు. అలాంటి వారందరికీ ఉచిత రీతిని సహకరించాలన్న భావంతో, తమపేరు చెప్పడానికి అంగీకరించని ఒక ఆధ్యాత్మిక గురుదేవులు, పాఠకుల సమస్యలకు సమాధానాలివ్వడానికి అంగీకరించారని తెలపడానికి ఆనందిస్తున్నాము.**

**పాఠకులు ఈ క్రింది ప్రశ్న కూపన్ పూర్తిచేసి వారంలోగా మాకు పంపితే, వారి నుండి మీకు సమస్యలకు పరిష్కారమార్గాలు అందజేయడం జరుగుతుంది.**

**ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అంగీకరించబడవని గమనించాలి. ప్రశ్నలు మాకు చేరిన వెంటనే వరసక్రమంలో సమాధానాలు అందించడం జరుగుతుంది.**

**– ఎడిటర్**

### గురుదేవో మహేశ్వరః
### సమస్య - సమాధానం

పేరు: ..................................................

పుట్టిన తేదీ : .............. సమయం: .............. నక్షత్రం: ..............

మీ ప్రశ్న : ..................................................

..................................................

*(స్థలం చాలనిచో వేరే తెల్లకాగితంపై రాసి ఈ కూపనుతోబాటు జతపర్చండి)*

చిరునామా : ..................................................

..................................................

..................................................

.............................. పిన్ కోడ్ : ..............

**గమనిక :**

* కూపన్ జతపర్చని ప్రశ్నలు అంగీకరించబడవు.
* ఒకరు ఒక సమస్య గురించి మాత్రమే ప్రశ్న రాసి పంపాలి.
* సమాధానాలు మాకు చేరిన ప్రశ్నల వరుసక్రమంలో, ప్రియదత్తలో ప్రచురించడం జరుగుతుంది. మీ పేరు, చిరునామా రహస్యంగా ఉంచాలని భావిస్తే ముందుగా ఆ విషయం తెలపాలి.

**– ఎడిటర్**

"తీపి తినాలంటే రోగం, భయం. కారం నమలాలంటే పళ్ళు లేవు" చిరుద్యోగి.

"వాళ్ళేం తింటారో పాపం!" అమ్మ.

"ఉన్నారుగా డాక్టర్లు. వాళ్ళేం తినమంటే అది తింటుంటారు. మరింత సంపాదించేందుకు బ్రతకాలిగదా!" తాతయ్య.

"అట్లా బోసినోటితో లొట్టలేసేబదులు పళ్ళు కట్టించుకుంటే యేంరా?" అమ్మ.

"కట్టించుకున్నార్ట. పాపం అవి సరిగా కుదర్లేదు. తీసి పారేశారు" తాతయ్య.

"ఈ దేశంలో కాకపోతే కొడుకు దగ్గరకి, అమెరికాకు పోయి కట్టించుకునేది" అమ్మ.

"అందుకే చూస్తున్నాడు. త్వరలో ఎన్నికలు వస్తున్నాయిగదా! ఏదో ఒక పార్టీ టికెట్టు సంపాదించి అసెంబ్లీ మెంబరు కావాలని చూస్తున్నాడు" తాతయ్య.

"పళ్ళు కట్టించుకోడానికి, ఎన్నికల్లో పోటీ చేసేందుకు సంబంధం ఏమిటి? బట్టతలకు, మోకాలికి ముడిపెట్టాలనే చూపే పెద్దాయనకెప్పుడూ!" అమ్మ.

"అసెంబ్లీ మెంబరయితే మంత్రి కావచ్చును. మంత్రయిన మర్నాడే ఆరోగ్యం కోసం ఈయన అమెరికా ప్రయాణం కట్టవచ్చును" చిరుద్యోగి.

"నువ్వింకా చాలా వెనుకబడివున్నావన్నయ్యా! ఇప్పుడు అసెంబ్లీ మెంబరయినా చాలు. ప్రభుత్వ ఖర్చుతో విదేశాలకు పోయి రావచ్చును. జరిగేది విహారయాత్రలేగాని వాటికి విజ్ఞానయాత్రలని పేరుబెడతారు. ఒక ఎమ్మెల్యే థాయిలాండులో మంచి మంచి ఆడపిల్లల పొందు మూడువేల రూపాయలకే పొందవచ్చు నని భారత యువతకు సందేశం అందించాడు కూడా!" డిగ్రీ హోల్డరు.

"గొప్ప విషయాలే పత్రికల్లో చదివి నేర్చుకుంటున్నావు" చిరుద్యోగి.

"జి.కె. తగినంతగా లేదని నువ్వే అన్నావుగదా!" డిగ్రీహోల్డరు.

"డబ్బుకోసం కొడుకు, ఆరోగ్యం కోసం తండ్రి! బాగుంది" అమ్మ.

"ప్రజల డబ్బయితే పోయేదేమీ వుండదు. స్వంత డబ్బు ఖర్చు చెయ్యాలంటే ఎవరికయినా బాధగానే వుంటుంది" తాతయ్య.

"ఈయన సంపాదించింది అక్కడ నెల రోజులక్కూడా సరిపోదు."

"ఏం, ఎందుకేంటి?"

"అమెరికా డాలరు మన రూపాయి ఒకటి కాదు. యాభై రూపాయలు పెట్టి ఒక డాలరు కొనుక్కోవాలి. అక్కడ డాలర్లు చెల్లుబాటవుతాయిగాని రూపాయలు కాదు" చిరుద్యోగి.

"ఏందో అంతా అయోమయంగా వుంది" అమ్మ.

"మనకట్లాగే వుంటుంది" వసంత.

"ఏమైనా వాళ్ళకేం మహరాజులు" అమ్మ.

"ఎంత మహరాజులైతే యేం లాభం?" వదిన.

"అదేందమ్మ అట్లా అంటావు?" అమ్మ.

"ఇంకేమనమంటావు! అంగట్లో అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని వుంది. పరుపులున్నాయిగాని వాటిమీద పడుకోగూడదట. నేలమీద చాప పరుచుకొని పడుకుంటారు. ఎ.సి.లు, ఫ్యాను గాలి పడవట. తినే తిండి కూడా మందులాగే తినాలట!" వదిన.

"అన్నీ వున్నవాళ్ళకన్నా ఏమీ లేని మనమే నయం" వసంత.

"అట్లాగనుకనే మనం ఇట్లా వున్నాం. కనీసం డైనింగ్ టేబులైయినా లేదు" డిగ్రీ హోల్డరు.

"టేబుళ్ళెందుకురా ఇంట్లో కూడా హోటళ్ళలో తిన్నట్లు! మనం ప్రకృతి తల్లి ఒడిలో వున్నాంరా! దాన్ని చెడగొట్టుకునే ప్రయత్నాలు చెయ్యగూడదు. పరిశుభ్రంగా ఉంచుకునే ప్రయత్నం చెయ్యాలి. దూరపు కొండలు నున్నగా కనిపిస్తాయి. అది నిజమని నమ్మగూడదు. అనుకరణ పనికిరాదు. వాడికుంది. నాకు లేదు అనే ఏడుపు నిలుపు. హాయిగా కష్టపడు. కష్టానికి తగిన సంపాదన చెయ్యి. తృప్తిగా తిను. హాయిగా బతుకు" తాతయ్య.

"నీ జీవితకాలమంతా అట్లాగే గడిపేశావు. మమ్మల్ని కూడా గడపమంటున్నావు" రుసరుసలాడాడు డిగ్రీ హోల్డరు.

"త్రోవ మార్చుండిరా. ఎండమావుల్లో నీళ్ళ కోసం పరుగెత్తండి. వాళ్ళలాగే మీరూ సంపాదించండి. వాతలు పెట్టుకోండి. రోగాలు కొనుక్కోండి. బోసినోళ్ళు సంపాదించుకోండి.." కోపమొచ్చింది తాతయ్యకు.

"తాతగారికి ఒక్క పన్నుగూడా ఊడలేదు. గట్టిగట్టి కాయల్ని కూడా ఇట్టే కొరికేస్తారు" అమ్మ.

"పాతకాలం మనుషులు గట్టిగా వుంటారట" వసంత.

"మనిషన్నవాడు ఎప్పుడూ రెండుకాళ్ళ జంతువే. పాతకాలం, కొత్తకాలం అంటూ లేవు. కాలం ఎప్పుడూ ఒకటిగానే వుంటుంది. మారేది మన ఆలోచనలు, పద్ధతులు, అలవాట్లు. విజ్ఞానం పెరగడంతోబాటు ఇవి మారుతుంటాయి. పులిని చూచి వాతలు పెట్టుకునే నక్కలు. నక్క శుభ్రంగా వుందని తమ చారలను కడిగేసుకునే పులులు ఎప్పుడూ వున్నాయి. జరిగే మార్పులన్నీ ఇట్లాంటివే. ఇష్టపూర్వకంగా తెచ్చుకునేవి కొన్నయితే, బలవంతంగా రుద్దబడేవి కొన్ని" తాతయ్య.

"వాళ్ళకు అన్నీ వున్నాయిగానీ అనుభవించలేరు. అయినా ఇంకా కావాలని ప్రాకులాడుతుంటారు. అదో వ్యసనం. మనకు అనుభవించగల శక్తి వున్నదిగానీ, అనుభవించేందుకు అన్నీ లేవు" కంచంలో చెయ్యి కడుక్కుంటూ అన్నది అమ్మ.

"వాళ్ళకు పళ్ళులేవు. మనకు పళ్ళున్నాయి" వదిన.

"కొరకలేని పళ్ళు వున్నా ఒకటే! లేకపోయినా ఒకటే!" డిగ్రీ హోల్డరు.

"పళ్ళు లేకపోయినా మొత్తం చప్పరించేస్తున్నారు వాళ్ళు. దాన్ని అపలేకపోతున్నారు పళ్ళున్న వాళ్ళు. తిరకాసంతా ఇందులోనే వున్నది!" నవ్వాడు చిరుద్యోగి.

నవ్వుతూ కంచం ముందునుంచి లేచాడు తాతయ్య. ✫

చదవండి! చదివించండి!!

ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

ఫిబ్రవరి 2004 సంచిక

విజ్ఞాన వినోదాల విపంచిక

